బహిష్టు ఆగినదా! దేవీపిల్సు (రిజిస్టర్డ్) ఏకారణమువల్లనైనను, యెన్ని వేలలో ఆగిన బహిష్టును గ్యారంటీగాను వెంటనే జారీ చేయును. నకలిమందులు నేవించి మోసపోకండి. ధర రు. 7/- స్పెషల్ రు. 9/- పోస్టులప్పు వేరు.

గర్భనిరోధం! సంతానము కోరని వారికి (స్పెక్ పిల్సు) 12 రోజులు సేవించిన శాశ్వతముగా 6 సం. లకు గర్భము కలుగదు. బహిష్టు అవుతుంటాయి. (స్పెక్ పిల్సు) వెంనరిగా సంతానం కలుగదు. పిల్సు రు. 10/-, పెట్టె రు. 5/8/-(పోస్టేజీ వేరు.

SEENU & COMPANY.
Post Box No. 1,638 (A) Madras-1.
బ్రాంచి: 134, పీరగాన్ రోడు, సింగపూర్)
Ceylon Agent:—
New Colombo Medical Stores, Colombo-11.



మార్గో సబ్బు

వాసనలేని వేప నూనెతో ప్రత్యేకంగా తయారైంది. దీని మృదువైన, ఆరోగ్యకరమైన మర్దనము, మురికిని, శరీరము పైని వాటు రోగ కారణమైన పుచుగులను ఎత్తివేసి, చర్మమును చక్కగా శుభ్రపరుచును. అవిరళంగా చర్మాన్ని మృదువుగాచేసి, అందంగాచేస్తుంది. ఈ సబ్బు వినోదకరమైన సువాసన గలిగి, ఎంతటి మృదువైన శరీరానికిగూడా వాడి తగినది.

A CALCHEMICO PRODUCT

(మద్రాసు ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు)



గ్రామరక్షణ. ముందుమాట అంగ్ సర్వేయరికి పుస్తకములు కావలసినవారు ఈదిగువ చిరునామాకే వ్రాయవలెను. వాడేరు గుంటూరుకు (వ్రాయకూడదు: ఇట్లు, వాడేరు స్తి నాగభూషణ రావు (S/o Late Lakshminarasimham) వాడే మద్రిపోస్టు. గుంటూరుజిల్లా.

కుష్ఠు జ్వర బాధలు వస్తే రా మేహ దద్రు వ్యాధులను గ్యారంటీపరిచిన మా కేటలాగు ఉచితం. పేర్కొని అడుగ కోరి. (రిజిస్టర్డు) డా॥ కె. వెంకటరావు, అలమూరు, రామచంద్రాపురం రా॥ జిల్లా గోదావరి.

అన్నింటికంటె పెద్ద ఉల్కా

—5,000 ఏళ్లనాడు కెనడాలో పడిందా?

ఉత్తర క్విబెక్‌లో చిత్రపటి పొవంలో నిండి ఉన్న నిర్జన ప్రదేశమునపై ఒక పెద్ద సొరంగం కనబడింది. ఉల్కాపాతంవల్ల భూమ్యుపరితలం దెబ్బతినగా ఏర్పడుతూ ఉండే సొరంగాలలోకల్లా ఇదే పెద్దదని గుర్తించబడింది.

మంచుతో చిత్తడిగా నిండి ఉండే కక్ష్యా—ఇప్పటి సూచనలవల్ల మనకు తెలియవస్తున్నట్టు—నిజంగా ఉల్కాపాతంవల్ల ఏర్పడినదే అయితే-దీనిమీదుగు ఆరెంజ్‌లోని లివర్‌పూల్‌కు అగ్నేయంగా ఉన్న ఎడ్డాయిట్లో ఉల్కాపాత సొరంగం కొమ్మరిల్లు కాగలదు. ఈ ఆరిజోనా సొరంగం వెడల్పు ఈ అంచునుంచి ఆ అంచుకు వాదాపు అరు ఫర్లాంగులు మాత్రమే.

ఈ కొత్త ఉల్కాపాత సొరంగం వెడల్పు రెండున్నర మైళ్లు. ఉల్కాపాతానికి సల్లపాతి పీఠభూమి పగులగా ఏర్పడింది ఇది. ఈ ప్రాంతపు మామూలును శోధించి ఒక కెనడియన్ భూగోళ శాస్త్రజ్ఞుల బట్టు ఇప్పుడే టొరాంటోకు తిరిగి వచ్చింది. ఈ బృహద్వలయం గోడలు ఉండ్రాతలాదికి 550 అడుగుల ఎత్తులో ఉన్నాయి. దీని పరిసరాలలోని విర్జన ప్రాంతంలో ఏకకేంద్ర వలయితమైన అలలు తిరంగాలు పెక్కులు కనిపించాయి. నిర్మలంగాఉండే సరస్సులోకి ఒకరాయి విసిరితే అలలు ఏవిధంగా వ్యాపిస్తాయో, ఆ విధంగా రాతిమీద ఈ ఏకకేంద్ర వలయితములైన తిరంగాలు అలా ఉన్నాయి.

63 వ ఉత్తర అక్షాంశరేఖకు 173 డిగ్రీలు నిర్మాణ రేఖాంశానికి కొంచెందగ్గరలో ఏర్పడ్డ ఈ సొరంగం క్విబెక్‌కు ఉత్తరపు అంచున కలదు.

హడ్సన్ అఖాతానికి, హడ్సన్ జలసంధికి మధ్యగల ఈ ప్రాంతం అంతా పట్టి మరుభూమి, దీనినంతా సర్వేచేసినా దీని సంగతి ఏమీతేలదు

ఫ్రెడ్ డబ్ల్యు. డాబ్ అనే ఒక సర్వేయర్ దీని ఉనికిని మొట్టమొదటిసారి గమనించాడు. ఈ ప్రాంతంఅంతా ఒకసారి విమానంలోనుంచిఫోటో తియ్యగా ఒక రాతివలయంమధ్య గుండ్రంగాఉండే సరస్సు ఒకటి అతి విచిత్రంగా కనుపించింది ఈయనకు. ఈ సంగతిని ఆ యన రాయల్ ఒంటారియోమ్యూజియాలజీ. మినరాలజీమ్యూజియంకు తెలియపరిచాడు.

అంతట ఈ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ వి. బెన్‌మీన్ టొరాంటో విశ్వవిద్యాలయం టొరాంటో గ్లోబ్, మెయిలు పత్రికలు ఏర్పాటు చేసిన పరిశోధక యాత్రికదళంతోపాటు ఆ ప్రాంతానికి విమానంలో వెళ్ళాడు. ఈ సొరంగం ఉనికిని ఈ పత్రికలు రెండూ "కాపీరైట్" వార్త క్రింద రొటిపారిగా ప్రకటించాయి.

ఈ సొరంగం దగ్గర నాలుగురోజులుండి టొరాంటోకు తిరిగివచ్చిన తరువాత డాక్టర్ మీన్ ఇలా అన్నాడు: "అక్కడ నేను తాత్కాలికంగా గమనించిన అంశాలనుబట్టి ఈ సొరంగం ఉల్కాపాతంవల్లనే ఏర్పడిందని నమ్ముతున్నాను. అయితే ఈ సంగతిని ఇదమిద్ధమని ఖచ్చితంగా తేల్చిరోయేముందు పరిశోధనాత్మకమైన పరిశీలన పరిశోధన జరుగవలసి ఉన్నది.

అసలు నేను ఇక్కడ పరిశోధనం ఏర్పరచుకోవడానికి బలమైన కారణాలు కొన్ని లేకపోలేదు ఈ సొరంగం పరిసరాలలో లావాకాని, అగ్నిపర్వతాలు సంబంధమైన రాళ్ళుకాని, మరే లక్షణాలు కాని కనబడలేదు. పైగా ఇక్కడ ఈ సొరంగం పడిన తీరు అంతా చూస్తే ఒక బ్రహ్మాండమైన రాతెట్టు ఒకటి తీవ్ర వేగంతో నేలలోకి దూసుకుపోవడం చేతనే ఈ రాతి భూమిలో ఇది ఏర్పడ్డట్టు కనబడుతుంది.

అయితే ఈ సొరంగంలోగాని, ప్రక్కనగాని ఉల్కాలకు సంబంధించిన ఇనుము అవశేషాలు ఏమీ కనబడలేదు. కాని ఈ ఉల్కాపాతానికి సంబంధించిన ద్రవ్యం అంతా ఎక్కడో ఎన్ని వేలమైలులోతున అణగి పడి ఉండవచ్చు. ఈ ప్రాంతంలో మాకు కొంచెం ఎడమవైపున కలిగిన గోదుమరంగు రాయి దొరికింది. ఇది బహుశా ఉల్కాను సంబంధించిన "ఏరోలైట్" కావచ్చు.

బహుశా ఈ ఉల్కాపాతం జరిగినప్పుడు పేయిలోపల ఉన్నుల రాయి భూగర్భంనుంచి విరిజిమ్మి పేయబడి ఉండవచ్చునని, బహుశా ఈ సంఘర్షణ మూడువేలు లేక అయిదువేల సంవత్సరాలకు పూర్వం—జరిగి ఉండవచ్చు నని ఈయన అంచనా వేశాడు. దీని సంగతి ఎస్కిమో ఇండియన్ ప్రాచీన తమ వాఙ్మయంలో ఎక్కడా ప్రస్తావించబడి ఉంటకోవడం, విశేషించి ఈ విధంగా అస్పష్టం చేయబడ్డ ఈ రాతి భూమిని తిరోగమిస్తున్న హిమానీనదం కొంచెమైనా కదలించలేక పోవడం తన ఈ నిర్ణయానికి ఆధారాలని ఆయన అన్నాడు.

ప్రస్తుతంలో ఉల్కాలు, క్రిందకు రాలే నక్షత్రాలు అన్నీ రుజువు. బృహస్పతి గ్రహాలకు మధ్యగా, మన భూమి పరిమాణంలో ఉన్న ఒక గ్రహం ఇదివరకు ఎప్పుడో ప్రేలిపోవడంవల్ల క్రిందకు రాలుతున్న ద్రవ్యశకలాలే అని కొందరు ఖగోళ శాస్త్రజ్ఞులు విశ్వసిస్తున్నారు. ఈ విధంగా కొన్ని గ్రహాలు గతులు తప్పి, అమిత వేగంతో భూమి ఆకర్షణ వలయంలోకి ప్రవేశించగా వాతావరణంలోమండ్రణ, విరోధక శక్తివల్ల అది తెల్లని కాంతివలె మిరుమిట్లుగొల్పేటంతగ వేడి ఎక్కిపోతుంది. సీటిలోపలా భాగం మధ్యలోనే మాయమైపోతూ ఉంటుంది. లేకపోతే అది అతి పెద్దని ఖండగానేలమీద పడిపోతుంది.

ఈ సొరంగాన్ని కనిపెట్టిన వ్యక్తిపేరిట దీనిని డాబ్ సొరంగం అని పిలవదలచుకున్నారు. ఈ సొరంగం ఏర్పడడానికి కారణభూతమైన ఉల్కాను గురించి పరిశోధించడమే తన ఇతర పాత్రం ఏమీలేదని, అయితే, ఆ ఉల్కా అనేక లక్షల టన్నుల బరువు ఉండవచ్చునని డాక్టర్ మీన్ అన్నాడు.

ఇంతవరకు ఉల్కా మరొకటి మనకాలపు నీటిమీద పడితే యావత్తు సరిగం మీదంతా ఛిన్నాభిన్నమై పోగలదని ఈ అదురుకే ఉండ్రా పాడు పైగ్రదురంలో జీ. ఎం సర్వనాశనం అయిపోతుంది. భూమ్యుపరితలం అంతా సరస్సులో లాగు పడినప్పటివలె సరంగ సంతరితమై పోతుంది. ఈ దాడి సొరంగంలోంచా సేరు ఉంది. ఇది ఎంతలోతో చెప్పలేము.

ఈ నీటి పైభాగం ఎప్పుడూ నడిచేసరికిలోపలా మూడు అడుగుల మందంగల మంచుతో నిండి వుంటుంది. ఏడాదిపొడుగునా మంచు పర్వతం పరే పేరుకుపోతూ ఉంటుంది. ఈ మంచు లోపల సరస్సు. ఆ ప్రాంతాలలోని ఇతర చిన్నసరస్సుల కంటె దాదాపు 80 అడుగుల యెత్తున ఉన్నది. అంటే భూగర్భంలో ఉల్కాపాతంవల్ల జరిగిన బ్రహ్మాండమైన ప్రేలుడుఫలితంగానే ఇది ఏర్పడి ఉండవచ్చునని చెప్పడానికి అవకాశం కలదన్న మాట.

ఈ సరస్సు అంచులూ, వంపులూ అన్నీ చిందరవందరగా రాళ్ళతో నిండివే ఉన్నాయి. ఇందులో ఒక్కొక్కరాయి "కాలిబంతి" అంత చిన్నదిగా ఉన్నది. మరొకటి పెద్ద బాకీ అంత పెద్దదికూడా ఉంది. ఇవి అన్నీహిమ అనావి సిద్ధంగా ఉండే రాతిముక్కలే. చూస్తూఉంటే బ్రహ్మాండమైన శక్తితో ఈ రాతి భూమి మధ్య నుగ్గుగా దంచబడ్డట్టు అనిపిస్తుంది. ఏటలు టోలెన్నో కనిపిస్తున్నాయి. ఒకదానికొకటి పోలిక సంబంధంలేని రాతిముక్కలు దగ్గర



(మిగతా 2 వ పేజీలో)



ఈ సొరంగం దగ్గరకు టోరాంటోనుంచి 3,340 మైళ్ళ దూరం వెళ్ళిన విమానం ఇంజనీరు "యాండీ జెబూకా" సరస్సు ఒడ్డున కూర్చున్నప్పటి చిత్రం. ఈ ఉల్కాపాత సొరంగంలోని సరస్సు కంటలమీది పేరుకున్న మంచుకూడా మనకు ఈ చిత్రంలో కనబడుతుంది



కెనడాలోని ఉత్తర క్విబెక్ రాష్ట్రంలో కొత్తగా కనుగొనబడ్డ ఉల్కాపాత సొరంగం విహంగమ దృశ్యం. దీని పెడల్పు 2½ మైళ్ళు

నీతిబద్ధమైన నవ సమాజ నిర్మాణం—పట్టభద్రుల భావి కర్తవ్యం వివరణ

మద్రాసు విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో శ్రీ గోవిందరాజులునాయుడుగారి హితవు

మద్రాసు, ఆగస్టు 19—

"మనమిప్పుడు సాంఘిక కల్లోలంలో చిక్కుకున్నాము. మానవత్వం పంచేహింస బయటకువస్తుంది. నీతి బద్ధమైన నవసమాజాన్ని నిర్మించినట్లయితే ఇక చింతించవలసిన పని వుండదు. ఇందుకు యువక విద్యావంతులు సమంకట్టాలని మద్రాసు లా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడుగారు నిన్న సాయంకాలం సెనెట్ హౌస్ (దెన్నెటిస్)లో జరిగిన మద్రాసు విశ్వవిద్యాలయం పట్ట ప్రదానోత్సవంలో స్నాతకోపన్యాసమిస్తూ పిలుపునిచ్చారు.

అనేక శతాబ్దాలక్రితంనాటి పద్ధతులను, ఆచారాలను, నియమాలను ఇప్పుడు, మిమ్మల్నందరూ అనుసరించాలనే వారి వాదానికి చెవి ఒగ్గినట్లయితే సాంఘికరంగంలో ఇప్పుడు కానవస్తున్న పిల్లోలం, ఆశాంతి మరింత భీకరమై భారతజాతి ప్రజకు మరింత అవస్థను కాగలదని హెచ్చరించారు.

మద్రాసు విశ్వవిద్యాలయం ఛాన్సలర్ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు.

ఇప్పటి సంఘ వ్యవస్థ సరిగా లేదని పేర్కొంటూ శ్రీ గోవిందరాజులు నాయుడుగారు యిలా అన్నారు.

"కాలేజీలలో విద్యార్థులు సంపాదించిన పుస్తక జ్ఞానమే అయిపోట్టయితే వారి సంస్కృతి వికాసం మాత్రం అంతంత మాత్రమే వుండక తప్పదు. అయితే ఇందుకు వారిని నిందించవలసిన పనిలేదు. అసలు ఇందుకు ఎవ్వరూ బాధ్యులు కారేమో నపిస్తుంది. మానవజాతి ఇంతవరకు సాధించిన అభివృద్ధిలోనే లోపమంతా వున్నది.

మన ఆదాయాలను ఎవరూ విమర్శించనంత వరకు, ఎదురు ప్రశ్నలు వేయనంతవరకు సంఘజీవనం కల్లోల రహితంగానే వున్నది. ఇకపై ఆదాయాలతో సరిపుగానందువల్ల నేమి, మరే యితర కారణాలవల్ల నేమి వాటిపై విమర్శలు వివరిస్తున్నకొద్దీ అశాంతి ఉప్పనిస్తుంది. ఇప్పుడు మన చుట్టూవున్న వాతావరణమదే.

మన ఆదాయ వ్యవహారాలను—మందిరాలకు చెందినవాటిని కూడా-అనేక మంది తూర్పార బట్టారు. నిజంగా వీటిలో కొన్నింటికి కాలదోషం పట్టింది. కాలానుగుణంకాని వాటిని పరిత్యజించి, కాలానుగుణమైన వాటిని అనుసరించే సాహసం మనకు వుండాలి. నవ సంస్కృతి నిర్మాణానికి కూడా మనం తగిన దీక్షతో కృషిచేయాలి.

ఈ కార్యభారాన్ని నిర్వహించడానికి మీరే (పట్టభద్రులు) తగినవారు. పట్టభద్రులపట్ల గౌరవాభిమానాలు తగ్గిపోతున్నవి. వారి శక్తి సామర్థ్యాలను శంకించడం కూడా జరుగుచున్నది. విద్యా ఎదానాన్ని అభివృద్ధి పరచడానికి ఒక చెంప కృషి సాగుతుండగా మరొక చెంప ఇప్పటి ఎద్యా విధానాన్ని అతి ఉత్సాహంగా విమర్శిస్తున్నారు. తర్కవిర్యవసానంగా ఇప్పుడు పట్టభద్రులలోనున్న వారికి హోదా ప్రతిపత్తులు లేకపోయినవి. వివిధ మైన హోదాలకు వారు గురిఅవుతున్నారు.

సూతన వ్యవస్థను నిర్మించడానికి కృషి చేస్తున్న సమయంలో దేశ నాయకత్వం విద్యావంతుల చేతి నుంచి తప్పిపోయినట్లయితే అత్యంత విషాద స్థితి ఏర్పడక తప్పదు.

లజ్జాల నిర్ణయంలో నేమి, వారి సాధనలో నేమి, వీరు సమాజపు పాత్ర విశ్వసనీయం. విరంతరపర్యవసాన సమయంలో ఎదురుపడ్డ సమస్యలను పరిష్కరించడానికి వారు సమర్థులు. నూతన తత్వశాస్త్రము ఆశయాలను, సిద్ధాంతాలను అనుగుణంగా మన ఆదాయాలను సంస్కరించాలను నియమాలను పునర్నిర్మాణంచేయగల శక్తి మీ పిక్కలలోనే కలదని నా విశ్వాసం.

నవసమాజ నిర్మాణానికి గాంధీజీ చేసినకృషిని ప్రస్తావిస్తూ యిలా అన్నారు. గాంధి మహాత్ముని కృషిలో హింసా మరానికి, మానవ మరానికి, చేసిన చేవయే మహోత్కృష్టమైనదని. గురునానక్, బసవ, రామమోహన రాయలవలె హింసా మతంలో పేరి లేదని బాపుజీ అంటే ఆయన కృషి పరిధిదక్కపోయేది. పైవారి బోధల పరికించగా సంఘర్షణ చేయం తొలగిపోతుందిగా కొత్తవాదాలు ఉద్భవించాయి. గాంధీజీ హింసామరానికి వేదపుంగైన అస్పృశ్యతను రూపుమాపి సంఘర్షణ విషయజీవిని వేల పెట్టారు.

నీతి నియమ పద్ధతులే అన్నిచుకాల ఆదర్శం. నకల మానవ సమానత్వం సిద్ధాంత సంఘర్షణ అనేక శతాబ్దాలనుంచి తప్పకుండేలేదు. ప్రజాస్వామిక రాజ్యంలో నవ్య మానవ సమానత్వ సిద్ధాంతం అమలుపరచ బడినప్పటికీ ఆచరణకు మాత్రం రావలసిలేదు. ఇప్పుడైనా అర్థిక సమానత్వం సమాన విద్యావకాశాలు ఉద్యోగ తదితరాన కాశాలను కల్పించవలసి వున్నది. పట్టభద్రులు ప్రజాసామాన్యానికి గురుతుల్యులుగా వుండి వారి సహాయసహకారాలతో నవసమాజం నిర్మించాలి."

2,500 మందికి పట్టాలు

ఈ యేడాది మొత్తం 2 439 మంది—1,550 మంది స్వయంగాను, 943 మంది పోస్టు ద్వారాను—పట్టాలు తీసుకున్నారు. తొలిపారిగా ఈ ఏడాదే సర్టిఫికేట్‌లు బంగారు పతకాలు ప్రదానం చేశారు.

మద్రాసు యూనివర్సిటీ ఛాన్సలర్ గవర్నర్ భావనగర్ మహారాజా వెనెట్ హౌసు పట్టి నిన్నటి జాతీయ యువజనసమ్మేళనాలు అయినవి వందనమర్పించారు.

పిమ్మట ఛాన్సలర్, ప్రో ఛాన్సలర్ (శ్రీ కె. మాధవమీనన్, వైస్ ఛాన్సలర్ (డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్) వెనెట్ సమ్మేళన చిత్రితమైన తమతమ దుస్తులను ధరించి సింధీకేట్ రూమునుంచి వెనెట్ హాలును సందర్శించి వచ్చారు. వారందరూ వైపున ఆసీనులయ్యారు.

వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్ కమతను విద్యార్థులను పరిచయంచేయగా ఛాన్సలర్‌వారికి పట్టాలు యిచ్చారు.

(6 వ కాలం తరువాయి)

వచ్చేరో అనిపిస్తుంది. పాట్ల పొక్కు మారు. ఆ ఎర్రటి జోళ్ళ పొక్కు మారు. మూడు దికనను తీక్షణంగా. వాళ్లశరీరంలో రక్తం ఉద్రం. కాని కాళ్లకు ఎరుపు చెప్పులు. చిరకపక ఎరుపు. చేతిలో సంచి ఎరుపు. పెదాలు, బుగ్గలు ఎరుపు రంగు - అంతా ఏ దేశాన్నుంచో తెచ్చి పెట్టుచున్న ఎరుపు. వాళ్ల కోర్కె అటువంటివి. వాళ్లదే, అటువంటి వాళ్లదే రాజ్యం!

మిగతా పిలుపుగా మనుషులు పోయారు. అరుపుల జోరు పలిమని తెగింది. పలిచాలి దాటునదేలుగోడు ఎగిరిపోయింది. రక్తం పరవడ. వాళ్ల జోళ్లు రక్తంలో తడిసిపోయినవి. అవని రక్తంలో తడిసిన రక్తం రంగుజోళ్లు.

కొద్దిగా విశ్రమిస్తున్న జీవులకు కర్మంటూ అలవాటు ఎడిపోయిన పాతికి చెందిన అనుభవంతో కొత్త జన్మ పొందాను.

తరిగి తిరిగి చూస్తే ఆ జోళ్ల అంగడిలో ఆ ఎర్రటి జోళ్లు కనబడలేదు.

తెగిన జోళ్లను ప్రమంగానికి. అనిపార్ల ప్రమం కానికి వదిలేసి తన రక్తం రంగు జోళ్లతో మనుషు నాగిపోయాను అనిపిస్తుంది. ఇలిపి అంగుళంలుంచి ప్రజ్వలిస్తున్న నాగుపాము, పాలు నా వహించి నేత్రాన్ని, అనిపి మంటలతో ఆపినుల్ ప్రకటించాను.

దివ్యకథ

అగ్నిగుండం

అందరి కళ్లు గడియారంమీద ఆనాయి.

లోపల గదిమంచి ఒకటే కేకలు. మేనేజర్ మాట్లాడుతూ అవరన!

అందరికళ్లు దిగజారిపోయి గుచ్చుకుపోయాయి. పైప్పులో, రికార్డులలో, పైపుపైబర్లలో, లెక్కల పుస్తకాలలో.

ప్రతీవ్యక్తి కుర్చీమీద కొండచివర తూలుతూ నిల్చున్నట్టు కూర్చున్నాడు.

గదిమంచి మనేలుమని గంట వినబడగనే, గుమ్మం తలుపులు దభేలున తెరవగనే, ఆఫీసు కుర్రవాళ్లు వందెపు గుర్రాల్లా పరుగెత్తుకుని రాగానే అందరి కళ్లల్లో మినుకు మినుకుమని వెలిగే దీపాలు ఆరిపోయేవి.

గోడమీద గడియారం ముల్లు మాత్రం కదలనంటుంది. ఒక్కక్కశేకంమీద శరద్రాలని యిచ్చుచుని దాని ఆరాటం. అందరికళ్లల్లో కాలం నిల్చిపోయింది. మేనేజర్‌కు మాత్రం కాలం శర వేగంతో పాగిపోతున్నట్టు ఆవేదన. అందరూ తనలా ఎందుకు బాధపడరని తెలియ కోపం. కాబట్టి యింటినుంచి సవినాడు కాఫీ ఫలహారాలు తెచ్చి అప్పుడికే అరగంటయింది!

గంట కొట్టింది. ఒంటిగంటన్నర. తక్కిన గంటలు మల్ల ఎప్పుడో!

అందరూ బయలుదేరారు. కోళ్ళిచ్చుకుంటూ కొందరు; కోట్లు తగిలించుకుంటూ కొందరూ; జేబులు, కడుపులు తడుముకుంటూ అందరూ!

అందరిలో అతనొకడు. అతని పేరు అన వసరం. అతనిపేరు అందరి పేరు కనక. అందరి పేరు అతనిపేరే!

ఆకలి పేస్తున్నది. పొద్దున్న ఏడున్నర గంటలకు ఆహారాదిగా వేసుకున్న మూడు బొట్టల మెతుకులు ఏ మూలకో! పొక్కా జేబులో రెండు అరాల పళ్ళు పూసుకుంది. కాస్త లేజెలూ ముందుకు పడిపోబోయే. కిస్ల రోడ్డుకు రెండు వైపుల కాలాలాకాస్తున్న కాఫీ దేవాలయాలకు అడుగుపెట్టి పోయాయి. తక్కినోళ్ళే ఆ కళ్ల సమర్పించుకుంటే సాదుంత్రం ఆఫీసుకుంటి యింటికి వెళ్లే ఆలోచన మానుకోవాలి. తెగించి బయటపడితే దారిలో శాస్త్రవిద్రి తిప్పుడు.

ఆకలి మాత్రం జలగలా అతన్ని వదలనంటుంది. ఏం చెయ్యాలి? అరగంటే విశ్రాంతికాలం. తర్వాత తిరిగి మేనేజర్ మందలింపులకు ఆహుతై రాత్రి ఏడున్నర గంటలకు పునర్జీవిస్తే కొన ప్రాణంతో ఇంటికి చేరుకోవాలి.

ఆకలి కాస్తయినా తగ్గిందా? అతనికి ప్రశ్న ఆకలి వాడినుంచి అన్నే! అయితే యిదుపుతు తరుగుకాస్త.

ఇంతవరకు మన ప్రాచీన ప్రతిభను పెనజల్లే పేర్పులను చూచాము అతమ. ఇప్పుడు అంతా నవ నాగరికత. ప్రపంచాన్ని జయించేసి, యుద్ధాల్ని వ్యాపారంక్రింద తయారుచేసిన దేశాల దివ్యప్రభ వెలిగిపోతున్నది.

కాని వెనవ పీడ వదలనట్టుండే మొదటికి యింత పని కట్టినా, కడుపులో ఆకలి చల్లార నట్టుందే?

పత్రికల్ని చూస్తే, నదిబజారులోనే ప్రపంచాన్ని పరిశీలించి సారాన్ని గడగడ తాగేస్తే; మన ప్రజ్ఞు సృష్టించిన యంత్రాల మహిమలో మునిగి తేలిపోతే; ఆకలి మాయమవ్వదా?

శ్రీ

జి. వి. రాఘవరావు

అతను అన్నీ చేశాడు. పత్రికల్ని గబగబా తిరగవేశాడు. ఒక్కొక్క బొమ్మచూచినప్పుడు దాని భావాన్నంతా వెలికి మనస్సులో నెమరు వేశాడు. ఒక్కొక్క వ్యక్తిని దాని అంచాన్ని, అసహ్యాన్ని, అనందాన్ని, దుఃఖాన్ని, దర్పాన్ని, పొందికను హృదయంలో పాటలు పాడుకున్నాడు; కథలు అల్లుకున్నాడు; నవలలు వ్రాసుకున్నాడు. ఒక్కొక్క యంత్రం అతన్ని పూహాపథంలో వెయ్యిమైళ్ల దూరంకు తీసుకొనిపోయి వైభవంలో భరతనాట్యాన్ని చేయించాయి.

కాని ఆకలి మాత్రం మూడుగుడనే వుంది. నన్నటి మూలుగు. పేగుల్ని దిగించేసే మూలుగు.

ఒక్క అడుగు ముందుకు వేశాడు. జోళ్లు వెనక్కులాగాయి. విదిగిపోయి, అతుకులలో నిండిన జోళ్లు ఎడాపెడా కాలం సమీపించిందని హెచ్చరిక నిచ్చాయి. చిరిగినజోళ్లు చిదిగిపోయిన జీవితాన్ని ముందుకు వెనక్కు- పూసి నేహానికి చిహ్నంగా నిల్చిపోయాయి.

ఆకలి అనే ముఖ్యమైన కోరికను తీర్చుకునేందుకు అతనిలో శక్తిలేదని దాహటంగా చాటు చున్నాయి ఆ జోళ్లు.

అరగంట కొట్టింది. అప్పుడే! మేనేజరు కేకలు గింగురుమంటున్నాయి అతని చెవులలో, పెన్లాలి. వెంటనే వెళ్ళిపోవాలి. గిర్రున తిరిగాడు. ఎదురుగ్గా జోళ్ళ అంగడి కనబడింది. అద్దాల పెనుక వింత వింత ఆకారాలలో రంగురంగుల జోళ్లు. బరువెక్కిన అతని హృదయం తేలిపోతూ వాటిమీద వాలింది. వడిరోడ్డుమీద పలువురి కోర్కెలను దాసుడయ్యాడు. ఎర్రటి జోళ్లు, రక్తంలో తడిసినట్టుంచె జోళ్లు అతన్ని ఆకర్షించాయి.

వెంటనే మేనేజర్ జోళ్లు, బాస్ జోళ్ల గుర్తు కొచ్చాయి. ఎనరి రక్తంతో తడిసిన జోళ్లో కదా అవి!

"ఆ కోర్కెలు మాకే చెల్లును. నువ్వెంత, నీ హోదా ఎంత! నువ్వెన్న పేనులా పడివుండక. ఆకలితో మలమల మాడతుమే పీకు మేము ప్రసాదించిన కోర్కెలు". భూమ్యాకాశాలు దద్దరిల్లేటట్టు వినబడ్డాయి. ఆ మాటలవెనుక అదికారులకంఠం అంగుమని మ్రోగింది.

ఆ శబ్దాలు అతని ఆకలిని మరింత రెచ్చకొట్టాయి. లోనికిపోయిన ఎప్పు గడుక్కొన్నాయి. రోడ్డుమీద అంతసేపు నిలువడం ప్రమాదమనే విషయాన్ని మరచిపోయాడు.

మోటారుకార్లు హారన్ మోత. ట్రాంబండ్ల సైకిళ్ళ గంటల గణగణ. రిక్షావాళ్ళ అరుపులు అతన్ని ప్రపంచంలోనికి తీసుకువచ్చాయి. కళ్లు తెరిస్తే రణరంగంలో పున్నట్టు కనబడ్డాడు.

పక్కన అవ్వమనేళ్లను "క్యాపిటల్" కాదు నుంచి దిగిన యిద్దరు స్త్రీలు ఎగురయ్యారు. నవ నాగరీకులు, చీర, రవిక తప్ప ఏ దేశంనుంచి

(మిగత 1 వ కాలంలో)



అంధ్రా రహట్

పనిలనమునకు. మన్నికకు ప్రసిద్ధిచెందినవి వేలకొలది పనిచేయుచున్నవి.

వివరములకు:—

ఆంధ్ర ఇండస్ట్రియల్ సిండికెట్ లిమిటెడ్,

విజయవాడ 1.

ముఖ్యపట్టణములలో యేజెంట్లు కావలెను.

బ్రాంచులు:—

(1) ఇంద్రబాగ్, సుల్తాన్ బజారు, హైదరాబాద్—దక్కన్

(2) నాగ్‌పూర్ టౌన్, నాగపూరు.

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, విరసాయమైన బహుప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0 సంతాన నిరోధనమునకు వర్తతి తాత్కాలికము రూ. 3. ఎల్లకాలము రూ. 6-0-0. వి. పి. అదనం 14.

(బరుబీజము) పిల్లకాయవాపు, బూర కాలు ఓడు పీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుదాడుట, వొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోపికి మందు రూ. 2.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A M.)
Bhowanipore : : CALCUTTA 25.
ప్రొపైటర్:— మెస్సర్సు అప్పా అండ్ సంపెనీ, 286. నేతాజీ సుభాస్ బంద్రబోస్ రోడ్డు, మద్రాసు.

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము దర రు. 1-8-0. పోస్టుఖర్చులు అ. 6. రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. హైహిందు బుక్ డిపో, అరుణాచల మొదలియారి, 26 వీటు మద్రాసు.

వసంత కుసుమాకరం

అతిమూత్రము, మధుమేహము మొదలగు వ్యాధులను పోగొట్టును. ఇంకా 226 రకముల ఆయుర్వేద బొషధములు లభించును.

శ్రీధన్వంతరీ ఆయుర్వేద సదనము

హెడ్ ఆఫీసు:—ఇంజరం, కాకినాడ తాలూకా, తూర్పు గోదావరి జిల్లా.

ఆంధ్ర దేశములో ముఖ్య పట్టణములో 11 బ్రాంచీలు కలవు.

హెూం ప్రింటింగు ప్రెస్సు

పేర్లు, అడ్రెసులు, పుస్తకాలు, లేబిల్సు, ప్రోగ్రాములు దీని సహాయంతో అందంగా అచ్చువేసుకొనవచ్చును. ప్రతి ఇంట్లోవుండవలెను. బరీదు నెం. 1 రు. 2-4-0 బా నెం. 2 రు. 3-4-0 బా; శ్రేష్ఠమైనది 4-4-0; స్పెషల్ రు. 5-0-0 బా; ప్యాకింగు పోస్టేజి 14అ॥

మేలురకం జ్య